## డివైడర్‌ను ఢీకొట్టిన లారీ



డివైడర్‌పైన ఒరిగిన లారీ

జీడిమెట్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీకట్టమైసమ్మ అమ్మవారి దేవస్థానం సమీపంలో బియ్యంలోడ్ వస్తున్న లారీ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో లారీ ఒకవైపు ఒరగడంతో బియ్యం బస్తాలు రోడ్డుపైన పడి ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం అందుకున్న ట్రాఫిక్ విభాగం ఘటనాస్థలికి చేరుకొని గాయాలపాలైన లారీ డ్రైవర్‌ను చికిత్స కోసం వైద్యశాలకు తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## ఆటో డ్రైవర్ నిజాయితీ

**ఆటోలో మరిచిన బంగారాన్ని తిరిగి ఇచ్చాడు**



అటో డ్రైవర్ నర్సింహను సన్మానించిన సిఐ

అల్వాల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: ప్రయాణికురాలు మరిచిన బంగారాన్ని నిజాయితీగా ఆటో డ్రైవర్ పోలీసులకు అప్పగించాడు. డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో అల్వాల్ పోలీసులు ప్రయాణికురాలిని గుర్తించి బంగారాన్ని అప్పగించారు. సంఘటనకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శనివారం ఉదయం సుచిత్ర నుంచి లోతుకుంట నర్తకి వరకు వెళ్ళేందుకు శ్వేత ఆటో ఎక్కింది. గమ్యస్థానం వద్ద మహిళ ఆటో దిగి వెళ్ళిపోయింది. కొంత సేపటికి ఆటో డ్రైవర్ నర్సింహ వెనుక సీటులో ఓ పర్సు ఉండడాన్ని గమనించాడు. ప్రయాణికురాలు పర్సు మరిచి పోయి ఉంటుందని నేరుగా అతను అల్వాల్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళాడు. పర్సును పోలీసులకు అప్పగించి జరిగిన విషయాన్ని తెలపగా పోలీసులు బాధితురాలిని గుర్తించారు. పర్సులో ఉన్న 3 తులాలు బంగారాన్ని ఇన్‌స్పెక్టర్ శ్వేతకు అందిండంతో పాటుగా ఆటో డ్రైవర్ నర్సింహను సన్మానించారు.

## గంగపుత్రులు ఐక్యంగా జీవించాలి: కాలేరు వెంకటేష్



గంగపుత్రుల సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

హైదరాబాద్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: అంబర్‌పేట ఆలీకేఫ్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన గంగపుత్ర సంఘం భవనాన్ని శనివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, గంభీరావుపేట గంగపుత్ర సంఘం నాయకులు గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మంగిలిపల్లి యాదయ్య, కోశాధికారి కె.గంగాధర్, మిగతా కార్యవర్గం ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగపుత్ర భవనాన్ని నిర్మించిన సంఘం నాయకులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని గంగపుత్రులందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. గంగపుత్రుల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని చెప్పారు.

### ఎమ్మెల్లార్‌ఐటిఎంలో ఘనంగా స్నాతకోత్సవం



విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేస్తున్న రాజశేఖర్‌రెడ్డి

దుండిగల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : నగరశివారు దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఎమ్మెల్లార్‌ఐటిఎం), ఫార్మసీ(ఎమ్మెల్లార్‌ఐపి) కళాశాలలు సంయుక్తంగా స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరై బిటెక్, పార్మసీ, ఎంబిఎ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉత్తీర్ణత పట్టాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బాధ్యతాయుతమైన పౌరులుగా గ్రాడ్యుయేట్లను రూపొందించడంలో ఉపాధ్యాయులు కృషి చాల గొప్పది అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి, ట్రెజరర్ మమతరాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ డా.కెవి.రెడ్డి, డా.అర్ణబ్‌మాలిక్, డీన్‌ఆఫ్ అకాడమిక్స్ డా.అబ్దుల్‌బాసిత్, డా.అమర్నాథ్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్‌ను కలిసిన ఈఈ విజయ్ కుమార్

ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త జూబ్లీహిల్స్ డివిజన్‌లోని దుర్గభవాని నగర్, దీన్‌దయాల్ నగర్, జవహర్‌నగర్ వంటి వివిధ ప్రాంతాలలో చేపట్టవలసిన సీసీ రోడ్డు పనుల గురించి శనివారం జూబ్లీహిల్స్ కార్పోరేటర్ వెల్దండ వెంకటేష్‌ను ఆయన కార్యాలయంలో జిహెచ్‌ఎంసి ఈఈ విజయ్ కుమార్ కలిసి చర్చించారు. అధికారులకు కార్పోరేటర్ కొన్ని సూచనలు చేయడం జరిగింది. రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలైనంత త్వరగా సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పోరేటర్ అధికారులను కోరారు. జిహెచ్‌ఎంసి అధికారులు ఈఈ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త



ఉప్పల్‌లో శనివారం డబుల్ బెడ్ ఇండ్ల ప్రారంభోత్సవంలో నగర మేయర్ విజయలక్ష్మిని నాకు ఇల్లు కావాలని ఆమె కాళ్లపై పడి వేడుకుంటున్న ఓ మహిళ



# కుత్బుల్లాపూర్‌లో కారుకు పోరు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించిన నాటి నుండి సొంత వర్గంలో అసమ్మతి సెగలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. సొంత గూటిలో ఉన్న ముఖ్య నేతలు ఇతర పార్టీల వైపు మొగ్గ చూపుతుండడంతో కుత్బుల్లాపూర్ బిఆర్‌ఎస్ కోటలో బీటలు మొదలైయ్యాయి. గత పది సంవత్సరాలుగా నిండు కుండాల ఉన్నా బిఆర్‌ఎస్ పార్టీలో ఇరువురి నేతల మధ్యల సయోధ్య లేకపోవడంతో ఎవరికివారు తమ ఉనికిని చాటుకునేందుకు వర్గాలు వీడిపోతున్నారు. క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నాయకులను ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు ఒక్కటి చేయగా స్థానిక ఎమ్మెల్యే సంక్షేమ సంఘాలు ప్రజలతో మమేకమవుతూ పాదయాత్రలో నిమగ్నమై తన సత్తా చాటుతున్నారు.




**బిఫామ్ అందేవరకు వర్గపోరు(టు) తప్పదా?**

**కుత్బుల్లాపూర్ బిఆర్‌ఎస్ కోటలో బీటలు**

**రోజురోజుకు పెరుగుతున్న అసమ్మతి రాగాలు**

**టికెట్ దక్కినా.. కలిసిరాని కార్పొరేటర్లు**

జీడిమెట్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : బిఆర్‌ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సిట్టింగ్‌లకే సీట్లు అని ప్రకటించడంతో గత కొంతకాలంగా తమకే దక్కుతుందని అనుకున్న టికెట్ చేజారి పోవడంతో ఎమ్మెల్సీ వర్గీయుల్లో గందరగోళం నెలకొంది. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కెపి.వివేకానంద్‌ను ప్రకటించిన నాటి నుండి ఆయన మద్దతుదారులు కార్యకర్తలు, అభిమానులు పండుగలు చేసుకోగా ఎమ్మెల్సీ వర్గీయులు స్థానిక కార్పొరేటర్లు అన్నింటికి దూరంగా ఉండడం చర్చనీయాశంగా మారింది. ఇతర పార్టీలు ఇదే అదునుగా బావించి బిఆర్‌ఎస్‌లో ప్రధాన భూమిక పోషిస్తున్న నాయకులకు తమవైపు తిప్పుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. గులాభి దళంలో గ్రూపు రాజకీయాలు వివేకుని విజయాన్ని అందిస్తాయా లేదా అనే సందిగ్ధత నెలకొంది. స్థానిక బిజేపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఈసారి ఎలాగైనా పదవిని దక్కించుకునేందు కిందిస్థాయి నాయకులను తనవైపు తిప్పుకుంటూ చాపకింద నీరులా వ్యాపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న నాయకులు ఒక్క అవకాశం కోసం పావులు కదుపుతున్నారు. గత ముప్పై ఏళ్లుగా ఒకే సామాజిక వర్గానికి చెందిన నాయకులు పదవి దక్కించుకుంటున్న అంశాన్ని లేవనెత్తుతూ, వారి అక్రమాలను ఎండగడుతూ మాకు అవకాశం కల్పించాలని తమదైన శైలిలో అనుచర బలాన్ని పెంచకుంటున్నారు. అధికార పార్టీలో సిట్టింగ్ సీటుకే టికెట్ దక్కిన అసమ్మతి రాగాలను బుజ్జగించే ప్రయత్నం చేయడం లేదని అసమ్మతి వర్గీయుల్లో వినిపిస్తోంది.

**బిఆర్‌ఎస్‌లో అసమ్మతి బిజెపికి కలిసిరానుందా**

అధికార పార్టీలో వెల్లువెత్తుతున్న అసమ్మతి రాగాలు ప్రతిపక్ష పార్టీ బిజెపికి కలిసొచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పార్టీలు పక్కన పెడితే కుత్బుల్లాపూర్ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు గత ముప్పై సంవత్సరాలుగా పదవులు దక్కించుకుంటున్నారు. గతంలో పార్టీ బిఫామ్ ఇవ్వకపోయిన స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించిన వ్యక్తిగా కూన శ్రీశైలంగౌడ్ నిలిచారు. ఆయన బిజెపిలో చేరిన నాటి నుండి కిందిస్థాయిలో నాయకులతో నిత్యం అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలుస్తూ దూరమైన తన అనుచరులను మచ్చిక చేసుకొని బలం, బలగం పెంచుకుంటున్నారు. ఈసమయంలో అధికార పార్టీలో చీలికలు ఆయనకు మరింత బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది. దీంతో ఆయన తన రాజకీయ చతురతకు మరింత పదును పెట్టి పదవిని సొంతం చేసుకోవడానికి మార్గం సుగమమం అయినట్లే అని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

**పూర్వ వైభవం వైపు టిడిపి, కాంగ్రెస్..** తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు తమ పూర్వవైభవాన్ని సొంతం చేసుకోవాలని ముమ్మర ప్రయత్నాలను కొనసాగిస్తున్నాయి. ఒకనాడు టిడిపి కంచుకోటగా ఉన్న కుత్బుల్లాపూర్ లో పూర్వవైభవం దక్కించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తీవ్ర పట్టుదలతో ఉన్నారు. టిడిపి ఓటు బ్యాంకు గణనీయంగా కలిగిన కుత్బుల్లాపూర్‌లో కాసాని జ్ఞానేశ్వర్ రంగప్రవేశం చేయడంతో బిఆర్‌ఎస్‌కు గట్టి పోటీనిస్తారని టిడిపి వర్గీయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా గతంలో కాంగ్రెస్‌లో కీలకనేతగా వ్యవహరించిన నర్సారెడ్డి భూపతిరెడ్డి కొంతకాలం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం మళ్ళీ రాజకీయరంగంలోకి సంపూర్ణంగా అడుగిడిన భూపతిరెడ్డి తనదైన శైలిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. పార్టీ సభలు ఎక్కడ జరిగినా అధిక సంఖ్యలో కార్యకర్తలతో హాజరవడంతో పాటు నియోజకవర్గంలో పాదయాత్రలు నిర్వహిస్తూ స్వల్ప వ్యవధిలో తన బలం పెంచుకున్నారు. ఇది ఇలా ఉండగా గతంలో వివిధ పార్టీలలో పనిచేసి సొంత గూటికి చేరిన కొలన్ హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు గుంజ శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డితో పాటు మరో పదిమంది కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు.

**కుత్బుల్లాపూర్ చతుర్ముఖ పోటీ**

**అధికార పార్టీకి అడ్డగా ఉన్న కుత్బుల్లాపూర్‌లో చతుర్ముఖ పోటి నెలకొంటుందా.. అంటే అవుననే సమాధానాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. 2018లో బిఆర్‌ఎస్ కాంగ్రెస్ మధ్యలో పోటీ నెలకొనగా నేడు నాలుగు పార్టీల మధ్య రసవత్తరమైన పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయి. నాలుగు పార్టీలలో బలమైన నాయకులు ఉండడంతో ఈసారి అవకాశం నియోజవకర్గం ఓటర్లు ఎవరికి అందిస్తారనేది విశ్లేషకులకు సైతం అందని విధంగా ఉంది. ఏది ఏమైనా బిఆర్ఎస్ వర్గపోరు ప్రతిపక్షాలకు మార్గం సులభతరం చేస్తుందనేది అంతటా వినిపిస్తుంది.**

# నిరసనలు.. నిలదీతలు

**గ్రేటర్‌లో రసాభాసగా డబుల్ ఇండ్ల పంపిణీ**

**24 నియోజకవర్గాల్లో**

**11,700 మంది లబ్దిదారులకు అందజేత**

**ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు**

**జరిగాయంటూ దరఖాస్తుదారుల ఆందోళన**

**ఇండ్లు ఉన్నవారికే మళ్లీ కేటాయించారన్న ఆరోపణ**

**ఉప్పల్‌లో తనకు ఇల్లు కేటాయించాలని**

**మేయర్ కాళ్లపై పడి వేడుకున్న మహిళ**

హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త: గ్రేటర్ వ్యాప్తంగా శనివారం చేపట్టిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీ రసాభాసగా జరిగింది. జిహెచ్‌ఎం సి పరిధిలోని 24 నియోజకవర్గాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేశారు. లబ్దిదారులకు 8ప్రాంతాల్లో 11,700ఇండ్లను పంపిణీ చేశారు. కుత్బుల్లాపూర్, బాచుపల్లిలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పంపిణీ చేయగా, అహ్మద్‌గూడలో మంత్రి మల్లారెడ్డి, పటాన్ చెరువులో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, బహ దూర్‌పుర ఫారూఖ్ నగర్‌లో మంత్రి మహమూద్‌అలీ ఇండ్ల పంపిణీ చేశారు. అలాగే మహంకాళ్‌లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఉప్పల్ శ్రీరాంనగర్‌లో మేయర్ విజ యలక్ష్మీ, ప్రతాప్‌సింగారంలో డిప్యూటీ స్పీకర్ పద్మారా వుగౌడ్ ఇళ్లపంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈనేపథ్యంలో బహదూర్‌పల్లిలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో గందరగోళం నెలకొంది. తమకు ఇళ్లు కేటాయించలేదంటూ అర్హులు ఆందోళనకు దిగారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అలాగే పలుప్రాంతాల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు పంపిణీ పాదర్శకంగా జరగలేదంటూ ఆరోపనలు వెళువెత్తాయి. ఇండ్లకోసం 7లక్షలమంది దరఖాస్తుదారులు అప్లై చేసుకోగా 95వేలమంది లబ్దిదారులను ప్రభుత్వం గుర్తించింది. కేవలం 13శాతమం మందికి మాత్రమే డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఉప్పల్‌లో డబుల్ ఇండ్ల పంపిణీకి వెళ్ళిన మేయర్ విజయలక్ష్మీ కాళ్లపై పడి ఓ మహిళ తనకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని వేడుకుంది.

**కార్యక్రమాన్ని బహిష్కరించిన ఎమ్మెల్యే రాజాసింగ్..** కొల్లూరులో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆకార్యక్రమాన్ని బహిష్కరించారు. బిఆర్ఎస్ నాయకులు వేదికపై మోదీ, బిజెపిని టార్గెట్ చేస్తున్నారని అందుకే వేదికపై నుంచి వచ్చేశానంటూ తెలిపారు. పేదలకు డబుల్‌బెడ్‌రూం పంపిణీ చేయడం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అర్హులు కాదని, అనర్హులు, బిఆర్‌ఎస్‌వాళ్లకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తున్నారని అన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో అర్హతలేని అనేకమందికి ఇళ్లు ఇచ్చారని 500మందికి ఇళ్లు కేటాయిస్తే 280మంది వరకు ఇళ్లు ఉన్నవారే ఉన్నారని దీన్నిబట్టి ఇండ్ల పంపిణీ ఏవిధంగా జరుగుతుందో అర్థం చేసుకోవచ్చునన్నారు.

# చెట్టు కూలి ఆటో డ్రైవర్ మృతి



హైదర్‌గూడ చౌరస్తాలో ఆటోపైన కూలిన వృక్షం

సైఫాబాద్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: హైదర్‌గూడలోని ప్రధాన రహదారిపై శనివారం పట్టపగలు మహా వృక్షం కూలిపోవడంతో ఒక ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగ మరొక ఆటో డ్రైవర్ స్వల ంగా గాయపడ్డారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది. సోమాజీగూడ ఎంఎస్ మక్తాకు చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ గౌస్‌పాషా (36) హిమాయత్ నగర్ నుంచి హైదర్‌గూడ మీదగా ఆటోలో బషీర్‌బాగ్ వైపు వెళుతున్నారు. కాగా హైదర్‌గూడలో సిగ్నల్స్ పడటంతో చౌరస్తాలో అతను ఆటోను నిలిపివేశారు. ఇంతలోనే ఫుట్‌పాత్‌పైన ఉన్న వృక్షం ఒక్కసారిగా కూలిపోయింది. చెట్టు ఆటో మీద పడటంతో గౌస్‌పాషా అక్కడికక్కడే మృతి చెందగా, మరొక ఆటో డ్రైవర్ స్వల ంగా గాయప డ్డారు. కరెంట్ వైర్లతో సహా చెట్టు కూలిపోయింది. దీంతో వివిధ వాహనాలు నడుపుతున్న వారు వాహనాలు వదిలివేసి పరుగులు తీశారు. కొద్ది సేపటికి ఆటోలోని గౌస్‌పాషాను చూసేటప్పటికి అతను తీవ్రమైన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం ఈ ఘటన తెలుసుకున్న నారాయణగూడ పోలీసులు, జిహెచ్‌ఎంసి, డిఆర్‌ఎఫ్ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. పోలీసులు గౌస్‌పాషా మృతదేహాన్ని స్వాదీనం చేసుకుని పోస్టు మార్టం నిమితం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. జిహెచ్‌ఎంసి సిబ్బంది చెట్టును ముక్కలు, ముక్కలుగా కట్‌చేసి అక్కడ నుంచి తొలగించడం జరిగింది. దీంతో ట్రాఫిక్ సమస్య తీరిపోయింది.

**బిఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన..** హైదర్ గూడ ప్రధాన రహదారిపై చెట్టు కూలిపోవడం ఆటోలపై పడటంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం, మరొక డ్రైవర్ స్వల్పంగా గాయపడటానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమేని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మిరామన్‌గౌడ్ ఆరోపించారు.

## కంటోన్మెంట్‌ను జిహెచ్‌ఎంసీలో విలీనం చేస్తేనే అభివృద్ధి జరుగుతుంది : సంకి రవిందర్



కంటోన్మెంట్‌ను జిహెచ్‌ఎంసీలో విలీనం చేసేందుకు ఏర్పాటు చేసిన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వికాస్ మంచ్ ప్రతినిధులు సంకి రవిందర్, గడ్డం ఏబేలు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్‌ఎంసీలో విలీనం చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్, అధ్యక్షులు గడ్డం ఏబేలు, తెలంగాణ ఉద్యమ నేతలు ప్రభుగుప్త, అంబాల శ్రీనివాస్, అరుణ్ యాదవ్‌లు తెలిపారు. శనివారం మహేంద్రహిల్స్‌లోని వికాస్ మంచ్ కార్యాలయంలో నూతనంగా విడుదల చేసిన బ్రోచర్స్‌ను వారు ప్రారంభించారు. జిహెచ్‌ఎంసీలో కంటోన్మెంట్ ప్రాంతాన్నీ ప్రత్యేక సర్కిల్‌గా కెటాయించాలన్నారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి రూ.25 వేల కోట్లు ప్రత్యేక పాకేజ్ ప్రకటించాలన్నారు. జిహెచ్‌ఎంసీలో విలీనమైన భూములపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. కంటోన్మెంట్ ప్రాంతాలో ఉన్న ఖాళీ స్థలాలను ఇండ్లులేని నిరుపేదలకు కెటాయించాలన్నారు. కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్‌ఎంసీలో విలీనం చేసస్తేనే బస్తీలు, కాలనీలు మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ మంచ్ ప్రతినిధులు మహ్మద్ పసీ, మధు, మురళీ యాదవ్, నర్సింగ్ యాదవ్, దమోదర్, సలీమ్, అరుణ్ కుమార్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో మూడవ దశకు డీపీఆర్‌లు.. నాలుగు కన్సల్టెన్సీల ఎంపిక



హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త: మెట్రో మూడో దశ ప్రాజెక్టులకు డీపీఆర్‌ల రూపకల్పనకు మెట్రో రైల్ శనివారం కన్సల్టెన్సీలను ఖరారు చేసింది. ఐదు అంతర్జాతీయ కన్సల్టెన్సీలు బిడ్‌లు సమప్పించగా..అర్‌మత కలిగిన నాలుగు కన్సల్టెన్సీలను (ఆర్‌వి అసోసియేట్స్, యూఎంటిసి, రైట్స్, సిస్ట్రా) సంస్థలు ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు. మూడో దశలో భాగంగా 12 కారిడార్లకు డీపీఆర్‌లు తయారు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఆర్వో అసోసియేట్స్ సాంకేతికంగా అత్యంత అధిక మార్కులను పొందడమే కాకుండా మొత్తం నాలుగు ప్యాకేజీలలోనూ కూడా అన్నిటికన్నా అతి తక్కువ ఆర్థిక బిడ్‌లను సమర్పించిందని మెట్రో ఎండి ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. టెండర్ నిబంధనల ప్రకారం ఆర్వో అసోసియేట్స్‌కి రెండు ప్యాకేజీలను ఇవ్వటం జరిగిందని, మిగిలిన రెండు ప్యాకేజీలను సాంకేతిక పరంగా రెండవ స్థానంలో ఉన్న సిస్ట్రా సంస్థ అతి తక్కువ ఆర్థిక బిడ్‌తో సమానంగా తగ్గించగా, ఆ సంస్థకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రెండు కన్సల్టెన్సీ సంస్థలు వచ్చే రెండు నెలల్లో ట్రాఫిక్ సర్వేలు, రవాణా రద్దీ అంచనాలు, ట్రాఫిక్ అంచనాలు, పలు రకాల రవాణా వ్యవస్థల విశ్లేషణ వంటి వివిధ అధ్యాయనాలు పూర్తిచేసి ప్రిలిమినరీ ప్రాజెక్ట్ నివేదిక (పిపిఆర్)లను సమర్పించాలి. ఆ తర్వాత మూడు నెలల్లో మెట్రో రైలు అలైన్‌మెంట్, వయాడక్ట్, భూమి ఉపరితల మార్గం, భూగర్భ మార్గం వంటి ఆప్షన్‌లు, స్టేషన్లు, డిపోలు, రైల్వే విద్యుత్ ఏర్పాట్లు, సిగ్నలింగ్, రైల్వే సమాచార వ్యవస్థ, రైలు బోగీలు, పర్యావరణం, సామాజిక ప్రభావం, ఆదాయ వ్యయ అంచనా, ఛార్జీల పట్టిక ప్రాజెక్టు అమలు విధానం వంటి విషయాలపై సవివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను (డిపిఆర్)లను సమర్పించాల్సి ఉంటుంది.

**ఎల్బీనగర్ మెట్రో స్టేషన్‌లో కొత్త ఎస్కలేటర్..** ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ ఆర్ట్-బి వద్ద కొత్త ఎస్కలేటర్ ఏర్పాటు చేశారు. ఈ మెట్రో స్టేషన్‌లో ప్రతిరోజూ సుమారు 70వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కసం కొత్త ఎస్కలేటర్‌ను ఏర్పాటు చేసి శనివారం మెట్రో ఎండి ఎన్వీఎస్‌రెడ్డి, ఎల్‌అండ్‌టి మెట్రో ఎండి కెవిరెడ్డిలు ప్రారంభించారు.



బహదూర్‌పుర నియోజకవర్గం ఫారూఖ్‌నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హోంశాఖ మంత్రి మహమూద్ అలీ,ఎంపి అసదుద్దీన్ ఓవైసీ,ఎమ్మెల్యే మోజంఖాన్‌లు

## ఫారూఖ్‌నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పంపిణీ

చార్మినార్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త : జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో పేద ప్రజలు కోసం బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఫారూఖ్‌నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌ఇళ్లు పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది.రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ,హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ,బహదూర్‌పుర నియోజకవర్గం శాసన సభ్యులు మోజం ఖాన్‌లు నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్నదని తెలిపారు. ఎమ్మెల్సీ రెహ్మత్ బేగ్,ఎంఐఎం కార్పొరేటర్లు, జిహెచ్‌ఎంసి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు



సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు శనివారం ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ ఏసీ బి. కృష్ణ, ఆలయ ఈఓ కుంట నాగరాజు సమక్షంలో జరిగింది. మొత్తం హుడీ ఆదాయం 40,18,632 అలాగే అన్నదాన హుండీ ఆదాయం 84,550 కాగా మొత్తం రెండు హుండీల ఆదాయం 41,03182 తోపాటు విదేశీ కరెన్సీ యు.ఎస్ డాలర్లు 52, సౌదీ రియాల్స్ 5 ఆదాయం వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కె.సాయిబాబాగౌడ్, ఏ ప్రభుగౌడ్, గౌతమ్‌రెడ్డి, ఎన్.అనిల్, ఎం.ఆంజనేయులు యాదవ్, జి.యాదగిరి యాదవ్, డి.పుష్పలత, యు.యాదగిరి గుప్త, పి.శ్రీదేవి ఇన్స్‌పెక్టర్ ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ సికింద్రాబాద్, బ్యాక్ ఆఫ్ బరోడా ఎస్ఆర్ నగర్ శాఖ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను అన్ని విధాల ప్రోత్సహించాలి

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : చేనేత కార్మికులను అన్ని విధాల ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ కార్పోరేటర్ తూము శ్రావన్ కుమార్ అన్నారు.మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌ల నూతనంగా ఏర్పాటు చేసిన ఆలిండియా హ్యాండ్‌లూమ్ హ్యాండిక్రాఫ్ట్ మేలాను ఆయన ప్రారంభించారు. ఇందులో మంగళగిరి ఉప్పాడ వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనర్ శారీస్, కాంతా వర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజ్‌లు, లక్నో చకిన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్ , వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి టాయ్స్ తదితర వంటివి అందుబాటులో ఉంచడం జరిగిందని నిర్వాహకులు గంగాధర్ రావు అక్బర్ ఆలీలు తెలిపారు.




దివంగత రాజశేఖర్‌రెడ్డికి నివాళులు అర్పిస్తున్న నాగులూరి సాయిబాబా తదితరులు,
వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పిస్తున్న కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ తదితరులు




వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సత్యంశ్రీరంగం, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైస్సార్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

# ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్సార్

**వైఎస్ లేనిలోటు తీర్చలేనిది: నాగలూరి సాయిబాబా**

**సికింద్రాబాద్..** నిరుపేదలకు అనేక వరాలు ఇచ్చిన దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీ వైఎస్. రాజాశేఖర్ రెడ్డి మన మధ్యన లేకపోవడం ఎవరూ తీర్చలేనిదని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రముఖ సంఘ సేవకుడు నాగులూరి సాయిబాబా అన్నారు. దివంగత వైఎస్. రాజాశేఖర్‌రెడ్డి వర్థంతిని పురస్కరించుకొని చిలకల గూడ లోని పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా జరిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగులూరి సాయిబాబా మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు ఎవరూ మరువలేనివన్నారు. ముఖ్యంగా పేదల పట్ల ఆయన చూపిన అధరణ వారి గుండెల్లో నిలిపేలా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, బాలమణి, ఆనంద్, రామ్‌లాల్, దేవుడు వెంకట్, అంజి. బాబా, ఆంజనేయులు, సతీష్‌కుమార్, ప్రమోద్, శంకర్ పాల్గొన్నారు.

**వైఎస్.ఆర్.కు నివాళులర్పించిన సర్వే**

**అడ్డగుట్ట..** తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కంటోన్మెంట్ సీనియర్ కాంగ్రెస్ నేతలు అల్లాడి గౌరి శంకర్, నందికంటి రవిల ఆధ్వర్యంలో శనివారం రెజిమెంటల్ బజార్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై తెలుగు రాష్ట్రాల ప్రజలకు సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలను కొనియాడారు. వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్‌ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్.డి. నాగేశ్ యాదవ్, శ్రీనివాస్, బాబురావ్, జాడ్జ పాల్గొన్నారు.

**కోట్లదిమంది తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్ఆర్ : సత్యంశ్రీరంగం**

**కెపిహెచ్‌బి కాలనీ..** పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన మహానీయుడు, కోట్లాదిమంది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నతవ్యక్తి స్వర్గీయ వైఎస్ఆర్ అని పీసీసీ సభ్యులు డా.సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు క్రిష్ణరాజ్‌పుత్ ఆధ్వర్యంలో మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యంశ్రీరంగం రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సంక్షేమాన్ని సరికొత్తగా నిర్వచించి ప్రజల అవసరాలే పాలనకు ప్రధానాంశంగా కావాలని చాటి చెప్పిన వ్యక్తి వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, ప్రకాష్‌ముదిరాజ్, మహేష్‌గౌడ్, నయీమ్, అక్బర్, బాలక్రిష్ణ, బలరాజ్, రాము, జిబిన్, మారుతీ, శ్యామలకుమారి తదితరులు పాల్గొన్నారు.

**మాజీ సిఎం వైస్సార్‌కు ఘన నివాళి**

**నిజాంపేట..** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్‌లోని ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రామక్రిష్ణ, సురేష్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## వైఎస్ హాయంలో పేదవాడు లబ్ధి పొందాడు



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న నాయకులు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : ప్రతి పేదవాడు లబ్ధి పొందాడు అంటే అది డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయాంలోనే అని సీనియర్ వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు ఎస్ రంగారావు అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఎస్.రంగారావు ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రజానాయకుడైన వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండి పోయారని ఎన్నో కుటుంబాలు ఒక మహనీయుడు కోసం కంటతడి పెట్టారని పేర్కొన్నారు. ఆయన ప్రజలకు చేసిన సేవలను ఎన్నటికి మరువలేరని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్‌డి షఫీ, ఎమ్ నర్సింహ, విఠల్‌రెడ్డి, పల్లల వేణు, జావేద్ ఆలీ, ఎమ్‌డి మొయినుద్దీన్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ,మాదవి, కాంత, పాల్గొన్నారు.

**4న టీటీడీపీ ఆధ్వర్యంలో మహా ధర్నాను జయప్రదం చేయాలి : ముప్పిడి గోపాల్**

బేగంపేట సెప్టెంబరు 2,ప్రభాతవార్త : తెలంగాణా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద మహాధర్నా ను నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి.కంటోన్మెంట్ టీడీపీ ఇంచార్జి ముప్పిడి గోపాల్ తెలియజేసారు.ప్రభుత్వం హామీలు వైఫల్యాలపై మహాధర్నాను నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు మేరకు ఈ మహాధర్నా కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని ముప్పిడి కోరారు.

## బోయిన్‌పల్లిలో ఘనంగా ఉర్సు వేడుకలు



దర్గాలో ఉర్సువేడుకల్లో ప్రార్ధనలు చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. శనివారం బోయిన్‌పల్లి దర్గాలో ముస్లిం మత పెద్దలు నిర్వహించిన ఉర్సు వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ఉర్సు వేడుకలకు ముస్లింలతో పాటు హిందువులు కూడా పాల్గొంటారన్నారు. ఈ సందర భంగా దర్గాకు పూలచాదర్ సమర్పించి ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ప్రతినిధులు చోటూ, హింతియాజ్, అజామ్, ఫజల్, శంషద్ పాల్గొన్నారు.

**అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలి**

**మాజీ మేయర్ బండకార్తిక రెడ్డి**



తార్నాక, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్గిఉండాలని మాజీ మేయర్ బండకార్తిక రెడ్డి పేర్కొన్నారు. తార్నాక సెయింట్ ఆన్స్ స్కూల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు సెంటర్‌ను జిల్లా అద్యక్షుడు శ్యామ్‌సుందర్ గౌడ్‌తో కలిసి కార్తికరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆమె పలువురితో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయించారు. శక్తి కేంద్రం ఇంచార్జి వీరన్న ఆధ్వర్యంలో జరిగిన ఓటరు లిస్టు వెరిఫికేషన్ కార్యక్రమంలో ఒబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పోచయ్య యాదవ్, బిక్షపతి యాదవ్, గోవర్ధన్, రాముపర్మ తధితరులు పాల్గొన్నారు.

## ఫింఛన్‌దారులు కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు



మణికొండ పోస్టాఫీస్‌లో పింఛన్‌దారులు కూర్చునేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన బెంచీలు

నార్సింగి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మణికొండ మున్సిపల్ పరిధిలోని పోస్టాఫీస్ వద్ద ప్రతీనెలా 600.మందికి పైగా ఆసరా, వృద్దాప్య, వితంతు పింఛన్‌లు అందజేయడం జరుగుతుందని, వీరిలో చాలా మంది వృద్దులు, వికలాంగులు లైన్లలో నిలబడలేక కింద కూర్చుండిపోతున్నారు. వర్షాలు కురిసిన రోజంతా నిలబడాల్సిన పరిస్థితి ఉంటుంది. వీరి బాధలు తెలుసుకున్న మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి వీరికి కూర్చునేందుకు బేంచీలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే అధికారులు సైతం సానుకూలంగా స్పందించి పోస్టాఫీస్ ఆవరణలో బేంచీలు ఏర్పాటు చేశారు. దీంతో పించన్ దారులంతా అధికారులు, పాలకులకు కృతజ్ఞతలు తెలిపారు. మేము అడుగకుండానే మా ఇబ్బందులు తీర్చారని పించన్ దారాలు ఆనందం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

**కెకెఎం ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్**



విద్యార్థులకు కిట్స్ అందజేస్తున్న కూన శ్రీనివాస్‌గౌడ్

జీడిమెట్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : విద్యార్థులకు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని కెకెంఎ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ భాజపా నాయకులు కూన శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. సూరారం లోని జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, గడియారం, గొడుగులతో కూడిన కిట్‌లను ఆయన అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు తమ ఆలోచనలకు పదును పెడుతూ తమ లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకెళ్లాలన్నారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో దుర్యోధన్‌రావ్, చండి శ్రీనివాస్, రఘుపతి, సురేష్‌గౌడ్, రాజేష్‌మిశ్రా, మహేష్, రమేష్‌గౌడ్, సంగీతాపాత్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి: హన్మంత్‌రెడ్డి



ఎన్‌ఎస్‌యుఐ దీక్షకు మద్దతు తెలుపుతున్న హన్మంత్‌రెడ్డి

నిజాంపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : డిఎస్సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలంటూ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి చౌరస్తాలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ హన్మంత్‌రెడ్డి తన మద్దతు తెలియజేస్తూ దీక్షలో కూర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని నిరుద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందంటూ మండిపడ్డారు. నోటిఫికేషన్ కోసం వేలాది మంది అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు మోగా డిఎస్సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయలాని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, గోపాల్‌రావు, గణేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కళ నెరవేర్చేడమే ధ్యేయం

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్**



పత్రాలను లబ్దిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో పేద ప్రజలకు సొంతింటి కళ నెరవేర్చడమే తన ధ్యేయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. నియోజకవర్గంలో 500 మంది లబ్దిదారులకు డబుల్‌బెడ్ ఇండ్లు మంజూరు అయ్యాయని, వీరందరికి మేడ్చల్ జిల్లా అహ్మద్‌గూడలో ఇండ్లకు సంబంధించిన కేటాయింపు పత్రాలను జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్, డిఎంపి డాక్టర్ తిప్పర్తి యాదయ్యలతో కలిసి అందించారు. శనివారం గాంధీనగర్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, బిఆర్ఎస్ నేతలు ముచ్చకుర్తి ప్రభాకర్, రామ్‌నగర్, అడిక్‌మెట్, గాంధీనగర్, కవాడీగూడ, ముషీరాబాద్, బోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజెస్, బల్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎం.రాకేశ్‌కుమార్, వల్లాల శ్యామ్‌యాదవ్, కాడబోయిన నర్సింగ్ ప్రసాద్, వై.శ్రీనివాస్, నేతలు ఎర్రం శ్రీనివాస్‌గుప్త తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ స్వయంగా లబ్దిదారులకు ఫోన్ చేసి చెప్పడంతో వారిలో ఆనందం వెల్లివిరిసింది. మొదటి దశలో 500 మందికి ఇండ్లను కేటాయించడం జరిగిందని, మొదటి దశలో రాలేదని బాధపడొద్దని, దశలవారీగా ఇండ్లు పంపిణీ చేస్తామన్నారు.

**బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే మోడీకి వేసినట్లే : కోట నీలిమ**

సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ రహస్య ఒప్పందంతో పనిచేస్తున్నాయని, బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే మోడీకి వేసినట్లేనని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ అన్నారు. శనివారం సనత్‌నగర్‌లోని అల్లావుద్దీన్ కోటి బస్తీలో స్థానిక నాయకులతో కలిసి డాక్టర్ కోట నీలిమ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నీలిమ మాట్లాడుతూ నగరం నడి ఒడ్డున ఉన్న అల్లావుద్దీన్ కోటి బస్తీ ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. సనత్‌నగర్ నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామని చెప్పుకునే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఈ బస్తీ కనబడలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బస్తీలో పాఠశాల, గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అమలు చేసి తీరుతామన్నారు.

## బిజెపి ప్రభుత్వంతోనే కంటోన్మెంట్ అభివృద్ధి : రామక్రిష్ణ



6వ వార్డు వాహిని నగర్‌లో రూ. 70 లక్షల వ్యయంతో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ, చిత్రంలో బానుక మల్లికార్జున్, కాలనీ అధ్యక్షుడు వినేయ్

కంటోన్మెంట్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాలు బిజెపి ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. శనివారం 6వ వార్డు వాహిని నగర్‌లో రూ. 70 లక్షల వ్యయంతో చేపట్టనున్న బిటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంపై ముఖ్య మంత్రి కేసిఆర్ సవతి ప్రేమ చూపుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాలి్సన తెలంగాణ టీపిటీ బకాయిలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. మంచినీటి సరఫరా చేయ దంలో రాష్ట్ర ప్రభుత్వం తగినంత మంచినీరు సరఫరా చేయకపోవడంతో పలు ప్రాంతాల్లో ప్రజ లు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బానుక మల్లికార్జున్, బాణాల శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు వినేయ్ కుమార్, రాంమోహన్, పార్వతీ పాల్గొన్నారు.

## నవంబర్ 19నుంచి 27వరకు కోటి పార్థివ లింగార్చన



లింగాల నమూన ఆవిష్కరిస్తున్న తంగిరాల రామచంద్రసాయి, డాక్టర్ వెంకట కె.గంజాం, ప్రసాద్ తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభావార్త: వారణాసి (కాశీ)లోని శివాలఘాట్ మహారాజా ఛేత్సింగ్ పిలిగ్రామేజ్ సెంటర్‌లో నవం బర్ 19 నుంచి 27వరకు శ్రీశ్రీశ్రీ విజయానంద గురుసేవా సమితి ఆధ్వర్యంలో కోటి పార్థివ (మట్టి)లింగాల అర్చనలను నిర్వహించనున్నట్లు సమితి వ్యవస్థాపక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తంగిరాల రామచంద్ర సాయి, డాక్టర్ వెంకట కె.గంజాం తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమూవేశంలో లింగాల నమూనాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే మొదటిసారిగా పార్థివ లింగాకార కోటి శివలింగాలతో ఈలింగార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఉత్సవాలకు శృంగేరీ శంకరాచార్యులు జగద్గురువులు విధుశేఖర భారతి స్వామిజీ, కంచి శంకరాచార్యులు, విజయేంద్రసరస్వతి స్వామి, నిఖిల్ చేతన కేంద్ర గురూజీ అనిల్‌కుమూర్ జోషి, మహారాష్ట్ర నాసిక్ కపిల్‌తీర్థ ఆశ్రమం గురూజీ కల్కిరాంమహారాజ్ తదితరులు హాజరవుతారని తెలిపారు. ఎనిమిది రోజులపాటు పార్వతీపరమేశ్వరులు, శ్రీనివాసుడు, రుక్మిణీ కళ్యాణాలు జరుగుతాయని, గరికపాటి నర్సింహారావు, చాగంటి కోటేశ్వర్‌రావు, సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచనాలు ఉంటాయని తెలిపారు. ఈసందర్భంగా గిన్నీస్‌బుక్‌తోపాటు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు వారు రికార్డు చేస్తారని పేర్కొన్నారు. ఈసమావేశంలో సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీలు అంబా ప్రసాద్, డాక్టర్ హరిహర నాదరాజు, ప్రతాప్, పాపారావు, బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను వాహనదారులంతా సద్వినియోగం చేసుకోవాలి

**నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి**

నార్సింగి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులంతా ఉప్పరిపల్లి కోర్టులో జరుగుతున్న " మెగా లోక్ అదాలత్" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నార్సింగిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, ఆర్‌సీలు లేకుండా వాహనాలు తోలి పోలీసులకు పట్టుబడ్డ వాహనదారులంతా మెగా లోక్ అదాలత్‌కు వెళ్లాలని సూచించారు. లోక్ అదాలత్‌కు వెళ్లాలనుకునే వాహనదారులు తమ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సు, ఆధార్ కార్డు, ఆర్‌సిలతో పాటు జిరాక్స్ కాఫీలు తీసుకొని ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు ఉదయం 7.గంటల వరకు వస్తే చార్జిషీట్ తయారు చేసి, అదే రోజు కోర్టులో హాజరు పరుస్తామని, తక్కువ ఫైన్‌తో జైలు శిక్ష లేకుండా కేసులను క్లోజ్ చేయడం జరుగుతుందని వివరించారు. కేసులను త్వరగా పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈ లోక్ అదాలత్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, కేసులున్న వారు దీన్ని ఉపయోగించుకోవాలని ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ముగిసిన హరికథా త్రిరాత్ర మహోత్సవాలు



ముగింపు కార్యక్రమంలో మామిడి హరికృష్ణ, మురళీమోహన్, కరాటే కళ్యాణి, చికోటి ప్రవీణ్, తనికెళ్ల భరణి తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 2,ప్రభాతవార్త: ఆదిభట్ల శ్రీకళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు,సినీనటి కరాటే కళ్యాణి ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆదిభట్ల నారాయణదాసు 159 జయంతి సందర్భంగా మూడు రోజుల నుంచి పంజాగుట్ట టోపాజ్‌ప్లాజాలో జరుగుతున్న హరికథా త్రిరాత్ర మహోహత్సవాలు ముగిశాయి. శనివారం జరిగిన కార్యక్రమంలో సంగీత దర్శకుడు పడాల తారకరామారావు భక్తిసంకీర్తనగానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాజీ ఎంపి మురళీ మోహన్, నటులు తనికెళ్ల భరణి, డాక్టర్ మామిడి హరికృష్ణ, బుర్రా సాయి మాధవ్, చీకోటి ప్రవీణ్, డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హరికథా త్రిరాత్ర మహోత్సవాలు హిందూ ధర్మం ఉట్టిపడేలా జరుగుతున్నాయన్నారు.

**తండ్రి ఆశయాలే వారసత్వ సంపదనుకున్న కుమారుడు ధన్యజీవి**

**తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి**




జాతీయస్థాయి సంగీత నృత్యోత్సవ విజేతలకు బహుమతుల అందజేస్తున్న రమణాచారి, దీపికారెడ్డి

రవీంద్రభారతి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త : 65ఏళ్ల సాంస్కృతిక ప్రస్థానంతో జాతీయస్థాయిలో 48వ అకిలభారత సంగీత నృత్య పోటీ ప్రదర్శనలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ జన్మభూమి స్వేచ్ఛాభారతి సంస్కృతికి నవ్య నాటక సమితి సాంస్కృతిక నీరాజనం అందజేయడం అభిలషించదగ్గ విశేషమన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు తండ్రి ఆస్తిపాస్తుల సంపదను వారసత్వంగా పంచుకొందామనే ఆలోచిస్తున్న నేటి సమాజంలో తండ్రి వేమరాజు నరసింహారావు ఆశయాలను పెంచుదామని ముందుకు తీసుకెళుతున్న కుమారుడు వేమరాజు విజయకుమార్ అపురూప ధన్యజీవని కొనియాడారు. ఈ పోటీల్లో బహుమతులు పొందడం కాదు పాల్గొనే అవకాశం రావడమే గొప్పని ఈ సంగీత నృత్యపోటీల్లో పాల్గొన్న కళాకారులకు ఉద్బోదించారు. నవ్యనాటక సమితి నిర్వహణలో వారంరోజులపాటు దిగ్విజయంగా జరిగిన సంగీత నృత్యపోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం ప్రముఖ నాట్యగురువు ఆనంద అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి ప్రఖ్యాత నాట్యగురువు, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు దీపికారెడ్డి, బ్రహ్మశ్రీ డా. తాడేపల్లి లోకనాథశర్మ, జి.వసుంధర, ఎ.రజిత్, ఆర్.ఎన్.సుధారాణి, సుధామాల తదితరులతో కలిసి ఈ జాతీయస్థాయి సంగీత నృత్యపోటీల్లో సబ్‌జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో ఉత్తమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా ఎంపికైన మొత్తం 18మంది కళాకారులను ఘనంగా సత్కరించి బహుమతులను అందజేశారు.

## యజమానుల సమిష్టి కృషితోనే సంధ్య టెక్నోవన్ నిర్మాణం పూర్తి: యజమానులు



సమావేశంలో పాల్గొన్న సంధ్య టెక్నోవన్ కొనుగోలుదారులు

గచ్చిబౌలి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త : రాయదుర్గం సంధ్య టెక్నోవన్ భవనంలో స్థలం కొనుగోలు చేసిన యజమానుల సమిష్టి కృషితోనే భవన నిర్మాణం పూర్తవుతుందని, సంధ్య టెక్నోవన్ మీద గతకొన్ని రోజులుగా వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని యజమానులు తెలిపారు. సంధ్య టెక్నోవన్ మీద గతకొన్ని రోజులుగా పలు ఆరోపణలు వస్తుండడంతో శనివారం టెక్నోవన్‌లో స్థలాలు కొనుగోలు చేసిన యజమానులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో నిర్మాణం ప్రారంభమైన సంధ్య టెక్నోవన్ బహుళ అంతస్థుల వాణిజ్య సముదాయంలో మొత్తం 130 మంది వివిధ కార్యాలయాలు, ఆఫీస్ స్పేస్‌లు, వాణిజ్య కార్యకలాపాల కోసం స్థలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2020లో నిర్మాణం పూర్తి చేసి యజమానులకు అందజేయాల్సి ఉండగా, డెవలపర్ సంధ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండి శ్రీధర్‌రావు కేసుల్లో ఇరుక్కొవడంతో నిర్మాణం మద్యలోనే నిలిచిపోయిందన్నారు. దీంతో భారీ ఎత్తున డబ్బు చెల్లించి టెక్నోవన్‌లో స్థలం బుక్ చేసుకున్న యజమానులందరం ఒక వేదిక మీదకు వచ్చి తామే నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని భావించామన్నారు. ఇందులో భాగంగా మొత్తం 84మంది కొనుగోలుదారులు కలిసి తమలో ఒకరైన విష్ణురెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేయడం కోసం ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. దీంతో తాము 2022లో నిర్మాణ పనులు చేపట్టే నాటికి భవనం అసంపూర్తిగా ఉండేదని, సరైన ప్రణాళిక లేకుండా భవనం చేపట్టడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వచ్చిందన్నారు. చివరికి కొనుగోలుదారుల ఆధ్వర్యంలోనే నిర్మాణ పనులను మొత్తం పూర్తి చేసి, భవనంలో పూర్తి మౌలిక వసతులను సమకూర్చడం జరిగిందన్నారు. దీంతో ప్రస్తుతం భవనంలో 40శాతం స్థలంలో కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, పలు సంస్థలు కార్యాలయాలు ఏర్పాటు చేశాయన్నారు. స్థానిక పాస్‌పోర్టు సేవా కేంద్ర సైతం ఏర్పాటు చేసేందుకు మంతనాలు జరుగుతున్నాయన్నారు. సమావేశంలో భవన నిర్మాణ సమన్వయకర్త కమాండర్ హరీష్ నాయని, కొనుగోలుదారులు నిరంజన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పేదలు గొప్పగా, ఆత్మగౌరవంతో బ్రతకాలనే కెసిఆర్ లక్ష్యం: ఎమ్మెల్యే కాలేరు



డిప్యూటీ స్పీకర్ పద్మారావుతో కలిసి డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త : అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తన నియోజకవర్గానికి చెందిన 500 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులతో సమావేశమయ్యారు. గ్రేటర్ మైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11,700 మంది లబ్ధిదారులకు ఇళ్లను అందజేయడంలో భాగంగా ప్రభుత్వం అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన 500 ఇళ్లను కేటాయించింది. పట్టా అందజేసేందుకు లబ్ధిదారులను ప్రత్యేక బస్సులో తీసుకొని ప్రతాపసింగారం తీసుకెళ్లారు. ముందుగా శనివారం ఉదయం అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో లబ్ధిదారులతో సమావేశమయ్యారు. అనంతరం ప్రతాపసింగారంకు లబ్ధిదారులతో ఎమ్మెల్యే చేరుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావుగౌడ్‌తో కలిసి లబ్దిదారులకు పట్టాలు పంపిణి చేశారు. అనంతరం కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్కొక్కరికి రూ.30-40లక్షలతో డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందజేస్తున్నారన్నారు. పేదలు గొప్పగా, ఆత్మగౌరవంతో బ్రతకాలనే సిఎం కెసిఆర్ లక్ష్యం మేరకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి అర్హులకు ఉచితంగా అందజేస్తుందన్నారు. ఇల్లు కట్టి చూడు, పెండ్లి చేసి చూడు అని మన పెద్దలు ఎప్పుడు చెబుతుంటారని, ఈ రెండు ఎంతో కష్టతరమైనవని అన్నారు. మన సిఎం కెసిఆర్ ఒక వైపు ఉచితంగా ఇల్లు నిర్మించి ఇస్తుండగా, మరోవైపు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ క్రింద లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్న గొప్ప మనసున్న మహారాజు అని పేర్కొన్నారు. ఈ ఇండ్లకు సిఎం డిజైన్ చేవారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్తకు సన్మానం

జీడిమెట్ల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న సామాజిక సేవా కార్యకర్తకు ఓ స్వచ్ఛంద సంస్థ ఘనంగా సత్కరించారు. భారత్ వికాస పరిషత్ తెలంగాణ శాఖ శనివారం కూకట్‌పల్లి లోని ఇందిరా చంద్రశేఖర్ ఆడిటోరియంలో కోలా రవీందర్ ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమకు దొరకిన సమయం లో సమాజానికి ఉపయోగపడే కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. అధ్యక్షులు నరేంద్ర కృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : జీవకన్

కంటోన్మెంట్,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు జీవకన్‌లు తెలిపారు. శనివారం కంటోన్మెంట్‌లోని మట్‌పోర్ట్ అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురికివాడల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మంజూ, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, మైఖేల్ అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

అల్వాల్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. శనివారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి కాలనీలో స్థానిక కార్పొరేటర్ జితేందర్‌నాథ్‌తో కలిసి ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగింది. బిటి,సిసి రోడ్లతో పాటుగా బతుకమ్మ పార్కులో లైబ్రేరీ ఏర్పాటుకు సంబంధించిన శిలా ఫలకాన్ని మైనంపల్లి ఆవిష్కరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తన బాధ్యతని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, వీది దీపాలు వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడంతో పాటుగా ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికి అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలలో ఇఇ రాజు, ఎఇ రవళి, జలమండలి అధికారి శాంభయ్య కాలనీ వాసులు ప్రేమ్ సాగర్, రామారావు, రమేష్ రావు, రాజా రెడ్డి, శ్రీనివాస్ బిఆర్ఎస్ నేతలు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన భారత్ కళా ఉత్సవాలు

తిరుమలగిరి,సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: బొల్లారంలోని కేంద్రీయ విద్యాలయంలో అంగరంగ వైభవంగా భారత్ కళా ఉత్సవాలు ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా సామూహిక నృత్యాలు, సోలో పాటల పోటీలలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. ఈ కళా ఉత్సవాలు ముగియడం, అందులో అత్యంత ప్రతిభకనబర్చిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో ప్రతిభకనబర్చిన విద్యార్థులను క్షేత్రియ పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యక్షులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆహ్వానం



ఎమ్మెల్సీకి ఆహ్వానపత్రికను అందజేస్తున్న క్రిష్ణయాదవ్

దుండిగల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్‌లో ఈనెల 3,4వ తేదిలలో నిర్వహించనున్న శ్రీరాజరాజేశ్వరి పోచమ్మ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకులకు హాజరుకావాలని కోరుతూ ఆలయ కమిటి సభ్యులు శనివారం ప్రభుత్వవిప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్, కౌన్సిలర్ జక్కుల క్రిష్ణయాదవ్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన అధికారులు



పాఠశాలను సందర్శించిన అధికారులు, గుర్రం పవన్‌కుమార్ గౌడ్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: భోలక్‌పూర్‌లోని మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ. 1కోటీ 84లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శంకుస్థాపన చేయనున్నారని బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. శనివారం అధికారులతో పాటు పాఠశాలను సందర్శించారు. సెప్టెంబర్ 5న ఉదయం 9గంటలకు కార్యాక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే శంకుస్థాపన అనంతరం ఇప్పటికే రూ. 33లక్షలతో నిర్మించిన అదనపు గదులను ప్రారంభిస్తారని చెప్పారు. పాఠశాలను సందర్శించిన వారిలో సికింద్రాబాద్ మండల డిప్యూటీ ఈఓ చిరంజీవి, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ డిప్యూటీ ఈఈ సంజీవ్, ఏఈ వెంకట్, హెచ్ఎం మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మహేష్, వెంకటేషన్ రాజు, బాబు, రమణ, లావణ్య విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనను ముక్త కంఠంతో ఖండించండి



ఫాస్టర్స్‌ఫెలోషిప్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తిరుమలగిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో లాల్‌బజార్ శాంతి ర్యాలీ లాల్ బజార్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్వాల్ మున్సిపల్ మాజీ చైర్మన్ జీవకన్,కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్‌లు పాల్గొని ఈ శాంతి ర్యాలీని ప్రారంభించారు. ఈ శాంతి ర్యాలీ లాల్ బజార్ అన్ని కాలనీలు మీదుగా మహంకాళి అమ్మవారి దేవాలయం ప్రాం గణం వరకు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ ఘటనను ముక్త కంఠంతో ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఇలాంటి ఘటనలు మరెక్కడా పునరావృతం కాకుండా వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్, కంటోన్మెంట్ ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు ఫాస్టర్ జూలియస్, ప్రధాన కార్యదర్శి ఫాస్టర్ మనోహర్, సహాయ కార్యదర్శి అరుణ్ విక్టర్, ఉపాధ్యక్షుడు అంద్రూ, కోశాధికారి ఆంద్రూ రాజు, 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు యశ్వంత్ కుమార్, రాజారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బిసిసెల్ ఉపాధ్యక్షుడు ఉమేశ్, కార్మిక విభాగం ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్, పాండు రంగం, మహిళా ఉపాధ్యక్షురాలు అనురాధ రెడ్డి, తోట సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ధర్నాచౌక్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావుగారు ప్రజల గుండెల్లో నిలిచిపోయారని సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. శనివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా, సినీ, రాజకీయ రంగాలలో ఆయన చేసిన సేవలు గుర్తించి, ఆగస్టు 28న రాష్ట్రపతి చేతుల మీదగా ఎన్టీఆర్ వంద రూపాయల నాణెం విడుదల చేసిన విషయం అందరికీ తెలిసినదేనని అన్నారు. మొదటి విడతలో 12 వేల నాణాలు, రెండవ విడతలో 40 వేల నాణాలు, మూడవ విడతలో 50 వేల నాణాలు అమ్ముడ వటమే కాకుండా మూడు లక్షల మంది నాణాల కోసం ఆర్డర్ చేసి, ఎదురు చూస్తున్నా రంటే ఎన్టీఆర్‌కు ప్రజల హృదయాలలో ఎంతటి స్థానం ఉందో అర్థం అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, సత్యనారాయణ, యాదగిరి, ఎల్.రవిగౌడ్ పాల్గొన్నారు.

## చిన్నారుల ప్రతిభకు అద్దంపట్టిన ఏకచక్రం నాటకం



రవీంద్రభారతి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ వాయిస్ స్టూడియో సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 45రోజులపాటు నిర్వహించిన ఉచిత వాయిస్ యాక్టింగ్, వాయిస్ ఓవర్ విభాగాల్లో 30గంటల స్టూడియో ప్రాక్టికల్స్ కిడ్స్ డ్రామా యాక్టింగ్ శిక్షణా శిబిరంలో రమేష్ కిషన్‌గౌడ్ వద్ద నటన, మెళకువలతో సంపూర్ణ శిక్షణపొందిన చిన్నారి కళాకారులు రమేష్ కిషన్‌గౌడ్ దర్శకత్వంలో రూపొందిన 45 నిముషాల నిడివిగల ఏకచక్రం సంస్కృత నాటకం ఆంగ్లంలో అద్భుతంగా తమతమ పాత్రలను పోషించి, పాత్రల్లో జీవించి నటనా ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంస్కృత ఉపాధ్యాయుడు పాపేశ్వరాశర్మ గౌరవ అతిథులు జంగయ్యగౌడ్, రమేష్‌కిషన్‌గౌడ్, తదితర డబ్బింగ్ కళాకారులతో కలిసి విజయవంతంగా శిక్షణ పొందిన చిన్నారి కళాకారులకు జ్ఞాపికలు, ధృవీకరణ పత్రాలలను ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్, శరణ్య, శ్రీనిక, కృష్ణశ్రీగౌడ్, సాన్వీ, ఋషీకేష్ తదితరులు పాల్గొన్నారు. గురువు రమేష్ కిషన్‌గౌడ్‌ను ఘనంగా సత్కరించారు.

## దేవాలయానికి సౌండ్ సిస్టం బహుకరణ



పంచముఖ విష్ణు గణపతి ఆలయ చైర్మన్ కృష్ణారావుకు సౌండ్ సిస్టంను అందజేస్తున్న సాయిజన్ శేఖర్

నాచారం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : షిరిడి దేవస్థానం సమీపంలో ఉన్న పంచముఖ విష్ణు గణపతి దేవాలయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్ సౌండ్ సిస్టంను బహుకరించారు. సుమారు రూ.51వేల వ్యయంతో కొనుగోలు చేసిన ప్రముఖ అహుజ కంపెనీ సౌండ్ సిస్టంను ఆలయ చైర్మన్ కృష్ణారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ్, కట్టబుచ్చన్న గౌడ్, సుగుణాకర్ రావు, షేక్ రఫిక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శాంతి మత సామరస్యం కోసం కృషి చేయాలి



సమావేశంలో పాల్గొన్నమైత్రి కమిటి ప్రతినిధులు

యాకుత్‌పుర, సెప్టెంబరు 2 ప్రభాతవార్త : శాంతి మత సామరస్యం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీలను పురస్కరించుకుని శాంతి సంక్షేమ సంఘం,మైత్రి కమిటి ఆధ్వర్యంలో కోకాకితట్టిలోని పాల్కే గార్డెన్‌లో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఎసిపి రుద్ర భాస్కర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ సందర్భంగా పాతబస్తీలో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు. హుస్సేనీ ఆలం ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి,శాంతి సంక్షేమ సంఘం, మైత్రికమిటి ప్రతినిధులు శ్రీకిషన్ శర్మ,తోస్ని వాలా, పోలీస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి డివిజన్ అభివృద్ధికి శాయశక్తుల కృషి

**కార్పొరేటర్ జూపల్లి**



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : కూకట్‌పల్లి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని డివిజన్ కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు శనివారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఏ.వి.బి.పురం కాలనీలో అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులతో కలిసి కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కాలనీలో అన్ని పనులను పూర్తి చేసుకున్నామని, అలాగే రోడ్డు నెంబర్ 3లో భూగర్భ డ్రైనేజీ పనులు కూడా మొదలుపెట్టామని, త్వరలో రోడ్డు పనులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. మంచినీటి లైన్ కూడా వేస్తామని, కొంత మందికి ఫింఛన్లు మంజూరు చేయాలని కాలనీ వాసులు కోరడంతో అధికారులకు వెంటనే సమాచారం అందించి, ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేసి అర్హులైనవారికి వెంటనే ఫింఛన్లు అందేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దరసింఘ్, ఆదినారాయణ, రమణారావు, వాసు, సింహాద్రి, లక్ష్మణ్, రాజు, వెంకట్రావు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**



డబుల్‌బెడ్‌రూం లబ్దిదారులను బస్సులో పంపుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త: పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. శనివారం డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులను లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియం నుండి ఆర్టీసీ బస్సులలో ఆయన దగ్గర ఉండి మేడ్చల్‌లోని హైమద్‌గూడా కు పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పేదల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని గుర్తుచేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో మొదటి విడతగా 500 ఇండ్లు శాంక్షన్ అయ్యాయని, లబ్ధిదారులు అందరికీ స్వయంగా తానే ఫోన్ చేసి చెప్పటం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులందరూ ఎంతో ఆనందంతో ఈరోజు మేడ్చల్‌కు బయల్దేరారని, ముషీరాబాద్ ప్రజలందరి పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంసీ తిప్పర్తి యాదయ్య, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, ముషీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుంటూ సిపిఐ భారీ కటౌట్ ఏర్పాటు



భారీ కటౌట్ ఏర్పాటులో పాల్గొన్న ఇ.టి.నర్సింహ్మా, ప్రేమ్‌పావని, ఎస్.ఛాయాదేవి

సైఫాబాద్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుందాం అనే ఆశయంపై ఈ నెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగే వార్షికోత్సవాల సందర్భంగా భారీ కటౌట్‌ను హిమాయత్‌నగర్‌లో సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహ్మా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఆనాటి పోరాట ఘట్టాలను, అమర వీరుల త్యాగాలను ప్రజల వద్దకు తీసుకుపోయి మరింత చైతన్యవంతం చేయడానికి ప్రతి ఏడాది సిపిఐ కృషి చేస్తున్నదని చెప్పారు. నాడు కరుడుకట్టిన భూస్వామ్య వర్గాల ప్రయోజనాలను కాపాడటం, తిరుగుబాటు చేస్తున్న ప్రజలపైన నిరంతరం అణిచివేత కొనసాగించడంలో భాగంగానే రజకార్లు అనే ప్రైవేటు సైన్యం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. నిజాం రాచరికానికి వ్యతిరేకంగా వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవారికే భూమి కావాలనే నినాదంతోనే తెలంగాణ ప్రజలందరూ పోరాటాలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. పదివేల ఎకరాల భూమిని పేదలకు పంచి, మూడు వేల గ్రామాలను విముక్తి చేసింది కమ్యూనిస్టులేనని ఆయన స్పష్టం చేశారు. ఆనాటి పోరాట స్ఫూర్తితోనే నేటి పాలకులు కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పి.ప్రేమ్‌పావని, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శి స్టాలిన్, ఎఐటియుసి నాయకులు ఎం.నర్సింహ్మా, బి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి : ఎమ్మెల్యే మాధవరం



పర్వత్ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్, జనప్రియ నగర్ బస్తీలలో స్థానిక కార్పోరేటర్ సబీహ గౌసుద్దీన్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. బస్తీలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తాము అన్ని వేళల అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో ఈప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరగా పూర్తి చేసేందుకు తగిన విధంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, కోఆర్డినేటర్ వీరారెడ్డి, పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాహేద్ షరీఫ్, జనప్రియ నగర్ అధ్యక్షులు కొండం శ్రీనువాస్ రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, టిఆర్ఎస్ రాజు, రోనంకి జగన్నాధం, సి.బ్రహ్మ, సుంకన్న, యోగిరాజు స్వామి, కళ్యాణ్ నాయక్, విష్ణు, రవిందర్‌రెడ్డి, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నెంబర్ 57 భూములపై ప్రజా ప్రతినిధులు స్పందించాలి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నేతలు రవీంరదర్‌రావు, కుమార్ యాదవ్

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : సర్వే నెంబర్ 57 భూములపై ప్రజా ప్రతినిధులు స్పందించి భూములను కాపాడాలని బిజెపి రాష్ట్రట కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్‌రావు, బిజేవైఎం నాయకులు కుమార్ యాదవ్‌లు ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషీగూడ ప్రాంతంలో ఉన్న సర్వే నెంబర్ 57 ప్రభుత్వ భూముల పైన డివిజన్ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్‌రావు, బిజేవైఎం నేషనల్ ఆఫీస్ కోర్డినేటర్ కుమార్ యాదవ్‌లు మాట్లాడుతూ 57 సర్వే భూములపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు ప్రభుత్వ భూముల లేక ప్రైవేట్ పరమా తెలపాలని కోరుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాహుల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గిరిజనుల హామీలను అమలు చేయకపోతే తిరుగుబాటు తప్పదు



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న గిరిజనులు

సైఫాబాద్, సెప్టెంబరు 2 ప్రభాతవార్త: రాష్ట్రంలోని 40 లక్షల మంది ఆదివాసీ గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ద్రోహం చేస్తే తిరుగుబాటు తప్పదని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్యనాయక్ హెచ్చరించారు. అమాయక గిరిజనుల సమస్యలను విస్మరించి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సిఎం కెసిఆర్‌కు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ది చెపుతామని హెచ్చరించారు. తెలంగాణ గిరిజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన గిరిజనుల నిరసన ప్రదర్శనలో గిరిజనుల డిమాండ్లతో కూడిన లేఖను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధిపై కెసిఆర్ అనేక బహిరంగ సభలలో అనేక హామీలు ఇచ్చారని ఇప్పటి వరకు ఏఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. పోడు రైతులకు శాశ్వత పరిష్కారం లభించలేదని, ట్రైకార్ రుణాలను నిలిపివేశారని, పది లక్షల గిరిజన బంధు పథకం ఏమైందని ఆయన ప్రశ్నించారు. తక్షణమే గిరిజనుల డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో సమాఖ్య నాయకులు నారాయణనాయక్, శ్రీను, చత్రునాయక్, అంజయ్య, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల గ్రామంలోని శ్రీశ్రీశ్రీనల్లపోచమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు శనివారం కన్నులపండువగా జరిగాయి. ఆలయకమిటి ఆధ్వర్యంలో తెల్లవారు జామున అమ్మవారికి అభిషేకం, పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## బిజెపి పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు



హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలుగా జూటూరు కీర్తిరెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.గౌతమ్‌రావు

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : బిజెపి పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ గౌతమ్‌రావు అన్నారు. శనివారం జుబ్లిహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపి సీనియర్ నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డిని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియామకం చేయడం జరిగింది. ఇందుకు గాను హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ గౌతమ్‌రావు కీర్తిరెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం కీర్తి రెడ్డి మాట్లాడుతూ తాను ప్రజా సమస్యలపై పోరాటం చేయడంతో పాటు బిజెపి పార్టీ పటిష్టతకు తనవంతు ఎంతో కృషిచేయడం జరిగిందని తన సేవలను గుర్తించి తనపై నమ్మకంతో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించినందుకు పార్టీ రాష్ట్ర అధినాయకత్వానికి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డికి జిల్లా అధ్యక్షులు డా.గౌతమ్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత పటిష్ట పరిచేందుకు తనవంతు శక్తివంచన లేకుండా కృషిచేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జూబ్లిహిల్స్ నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ కుంభాల గంగరాజు, సీనియర్ నాయకులు గూడూరి శ్రీధర్‌రెడ్డి, గణేష్ గౌడ్, రూప, తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**FOR SALE**

★ 2 BHK FLAT (EAST & CORNER) ON 1ST FLOOR, AT NIZAMPET FOR SALE. CONTACT: 7799903223.
(Ro.No.24635)

**CHANGE OF NAME**

★ I, LAKSHMI LAVANYA R/O.H.NO.3-9-47/1/401, THIRUMALA RES, ASHOK NAGAR, MALLAPUR, HYD. CHANGED MY NAME AS LAVANYA DOKKU W/O. DOKKU RAMU.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE MECHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI**
**O.S.NO. 226 OF 2023**

BETWEEN:
GUNNALA ANJAIAH And others
.. **PLAINTIFFS**
**AND**
THE TAHSILDAR Medipally Mandal And others
.. **DEFENDANTS**

To
D-2 ALL CONCERNED

**NOTICE**

The Plaintiffs had filed the above suit for Declaration to declare the Plaintiffs are the legal heirs of Late Gunnala Shekar in respect of Plot No.9 Part, admeasuring 135 sq.yds or 112.8 sq.mts in Sy.No.80, situated at Changicharla Village, Boddupall Municipal Corporation, Medipally Mandal, Medchal-Malkajgiri District and bounded on North: 40 Feet Wide Road, South: Plot No.9 Part, East: Plot No.9 Part and West: Plot No.10. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 03.10.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in dueprocess of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
**Sd/- C.RUTHWIK REDDY,**
**G.MADHUSUDHAN REDDY,**
Advocates,
H.No.2-2-24/A/24, D.D.Colony,
Hyderabad - 500 013.
**Phone: 9848707757**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR HYDERABAD :( SOUTH): AT: ERRAGADDA, HYDERABAD.**
**A.B.R.C.F.NO: 68 OF 2023**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PRIVATE LIMITED., DILSUHNAGAR BRANCH, Rep by it's Senior Manager cum GPA Holder.
**.....DISPUTANT**

Mr.Shaik Imam,S/o.Shaik Arif,Aged about 29 Years,R/o.H.No:37-93/309/2,Madhura Nagar,Nare det,Malkajgiri,Hyderabad, PIN: 500056,Occ:SR AR Associate Facilities, O/o.Gebbs Health Care Solutions, No:Level No:5,Tower-1,Phase-II,Raiaskaran Techpar, AndheriKurla Road,Sakinaka Mumbai, PIN:500708.
Mr.Syed Mehmood,S/o.Syed Khader,Aged about 52 Years,R/o.H.No:42-826,Moula Ali, Chanda Bagh,Moula-Ali,Hyderabad, PIN: 500040,Occ:Driver-1,Staff No:209237, O/o. TSRTC,Contonment Depot(0617), Secunderbad.
Mr.Syed Rizwan,S/o.Syed Imam,Aged about 35 Years,R/o.H.No:16-2-738/C, Asmangadh, Near BSNL Office,New Malakpet,Hyderabad, PIN:500036,Occ:Network Administrator,EMP No:379, O/o. AIM Computer Consulting Pvt Ltd,Plot No:6,HCAP Colony,Kharkhana, Secunderbad.
Mr.Syed Rehan,S/o.Syed Imam,Aged about 32 Years,R/o.H.No:16-02-738/C, Asmangah, Near BSNL Office,New Malakpet, Hyderabad, PIN:500036,Occ:IT Staff Exucutive,EMP Code:2034, O/o. Chinmaya Software Solutions,No:6-3-853/8,1 st floor,Aparajitha Colony,Lane Before of VIP Luggage Show room, Greenlands, Ameerpet, Road, Hydrabad,PIN:500016.
Mr.K.Seshu Babu,S/o.K.Venkateswara Rao, Aged about 49 Years,R/o.H.No:9-1-34/30/80,Bapu nagar, Langer House, Hyderabad,PIN:500008, Occ:Conductor-2,Staff No:213003,O/o. TSRTC, Canton ment Depot,(0617) Secunderabad.
**.....Opponent.**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.8,52,700-00** (Eight lakh fifty two thousand seven hundred only) and the same is posted to Date: **25-09-2023** for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Hyderabad (South) at 8-3-166/5/2 ,2 nd Floor, Nayeem Estate, Adj to Bata Show Room, Erragadda, Hyderabad, at 03-00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the case will be disposed on its merits as exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
**S. RAVIKANTH**
Advoate
SHRIRAM CHITS (INDIA) PRIVATE LIMITED
DILSUKHNAGAR Branch,Hyderabad.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR HYDERABAD :( SOUTH): AT: ERRAGADDA, HYDERABAD.**
**A.B.R.C.F.NO: 67 OF 2023**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PRIVATE LIMITED., DILSUHNAGAR BRANCH, Rep by it's Senior Manager cum GPA Holder.
**.....DISPUTANT**

Mr.Bonapu Sainath,S/o.Babu Rao,Aged about 32 Years,R/o.H.No:1-37-502,Forty Quarters, Balamrai,Secunderabad, PIN: 500003,Occ:Employee,O/o.Jobanputra's Insurance Shoppe,O/o. No:6-6-122, Behind SBH, Kavadiguda, Secunderabad, PIN: 500080, Telangana State.
Mrs.B.Vijaya Lakshmi,W/o.B.Vijaya Krishna Kishore,Aged about 40 Years,R/o.H.No:3-155-40, Forty Quarters, Balamrai, Secunderabad, PIN: 500003,Occ:Junior Accounts Officer,EMP Code: 01079928, O/o.TSS PDCL, Southern Power Distribution Company of Telangana Ltd, Mint Compound, Hyderabad.
Mr.B.Vignesh,S/o.Raghunath,Aged about 34 Years,R/o.H.No:2-5-25,K.K. Basthi, Sikh Village, Near Raja Rajeshwari Gardens, Secunderabad, PIN:500009, Telangana State,Occ: Sorting Assistant, EMP Id:10202441,O/o.Department of Posts,Sub Record Officer,RMS V Division, Eluru, PIN:534005, Andhrapradesh.
Mr.Siva Murali Seshan,S/o.Siva Damodar, Aged about 27 Years,R/o.H.No:1-37-454/A,Quarter No:40,Near Water Tank, Balamrai,Secunderabad,PIN:500003,Occ :Police Constable/Reserve PC,EMP Code: 4502807,O/o.Government of Telangana State Poice,Hyderabad.
**.....Opponent.**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 6,31,690-00** (Six lakh thirty one thousand six hundred and ninety only) and the same is posted to Date: **25-09-2023** for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Hyderabad (South) at 8-3-166/5/2 ,2 nd Floor, Nayeem Estate, Adj to Bata Show Room, Erragadda, Hyderabad, at 03-00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the case will be disposed on its merits as exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
**S. RAVIKANTH**
Advoate
SHRIRAM CHITS (INDIA) PRIVATE LIMITED
DILSUKHNAGAR Branch,Hyderabad.

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక :ఎమ్మెల్యే



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** డబల్ బెడ్‌రూమ్‌ల ఎంపిక విషయంలో ఎటువంటి అవకతవకలు జరగలేదని పారాదర్శకంగానే ఎంపిక చేశామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్‌బినగర్ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతగా 500 మందిని డబల్ బెడ్‌రూమ్స్ ఇండ్ల లాటరీ పద్ధతిలో ఎంపిక చేయగా లబ్ధిదారులకు ఎల్‌బినగర్ సర్కిల్ నుంచి ప్రతాప్ సింగారంవరకు వెళ్ళడానికి బస్‌లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్స్ ఇండ్లలో దాదాపు 4752 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. ఎవరెన్ని విమర్శలు చేసిన పేదలకు నీడ కల్పించేందుకు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లతో పాటు స్వంత స్థలం ఉన్న వారికి గృహలక్ష్మీ పథకం క్రింద మూడు లక్షలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, ఉపకమిషనర్లు దశరథ, రవీందర్, భారాస పార్టీ అధ్యక్షులు శ్రీశైలంయాదవ్, ఆనంద్‌గౌడ్, ఆశిష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు



మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం వేముల రాధిక శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక కౌతం, కృష్ణశబ్దం, రామాయణ శబ్దం, బ్రహ్మాంజలి, మూషిక వాహన, గంగం గణపతి తరంగం తదితర అంశాలను కళాకారులు మోక్షిత, నక్షత్ర, వన్యశ్రీ, అతిథి,శ్రీనిక, నిత్య, రాధిక, సంహిత తదితరులు ప్రదర్శించి ఆహుతులను మెప్పించారు. శనివారం సెలవు దినం కావడంతో సందర్భకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వాహకులు తెలిపారు.

## కమ్మగూడ పరిధిలో మంచినీటి పైప్ లైన్ పనులు ప్రారంభం : చైర్‌పర్సన్ అనురాధ



పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ అనురాధ, ఐలయ్య తదితరులు

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని చైర్‌పర్సన్ అనురాధ రాంరెడ్డి పేర్కొన్నారు. కమ్మగూడ 22 వార్డులోని శివాజీనగర్ ఫేజ్-1,2, బొక్క నారాయణరెడ్డి, వెంకటేశ్వరస్వామిఆలయం కాలనీల్లో మంచినీటి పైప్‌లైన్ పనులను కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. సాగర్ ప్రధానరహదారి స్వామి వివేకానందచౌరస్తానుంచి వెంకటేశ్వర ఆలయంవరకు మెటల్ రోడ్డును నిర్మాణం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంగమ్మ శివకుమార్, ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, హరిత యాదగిరి, కమిషనర్ శ్రీకాంత్, జలమండలి ఏఈ వినయ్, కాలనీ వాసులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమానికి మోడీ కృషి : భాగ్యలక్ష్మి



మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** ప్రధాని మోడీ దేశ ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని మూసారంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రధాని మోడీ వంటగ్యాస్ సిలిండర్‌పై రూ. 200 తగ్గించడంతో డివిజన్‌లో నాయకులు కార్యకర్తలు కార్యకర్తలతో కలిసి ఆమె మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మోడీ సాధ్యంలో దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, సందడి సురేందర్‌రెడ్డి, కొప్పుల దినేష్, జక్కా మోహన్‌రెడ్డి, దేవేందర్, యాదగిరి, సురేందర్, గణేష్, లక్ష్మణ్, రంజిత్, కొంగర ప్రవీణ్, అంబబాయ్, తులసి, గాయత్రి, రమాదేవి, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద, మాతృదేవోభవ అనాథ ఆశ్రమాలకు నాగార్జున విద్యార్థుల వితరణ



ఆశ్రమానికి పప్పు, బియ్యాన్ని అందజేస్తున్న నాగార్జున విద్యార్థులు

**వనస్థలిపురం, సరూర్‌నగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** వనస్థలిపురం నాగార్జున పాఠశాలవిద్యార్థులు వివేకానంద అనాథాశ్రమానికి 5 క్వింటాళ్ల బియ్యం, 50కిలోల కందిపప్పు విరాళంగా అందచేశారు. విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి ఇటీవల పాఠశాలలో ఛారిటీ డే నిర్వహించారు. విద్యార్థుల నుంచి సేకరించిన సరకులకు ఆశ్రమానికి విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు సమాజంపట్ల అవగాహన కల్పించి వారిని ఉన్నత విలువలు కల్గిన పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఏఓ అల్లు శేషారావు, అకాడమిక్ డీన్ రాజశేఖర్, వైస్‌ప్రిన్సిపల్ లక్ష్మి, ఇంఛార్జీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మీర్‌పేట్ నాగార్జున పాఠశాల ఆధ్వర్యంలో...** మీర్‌పేట్ నాగార్జున మాంటిస్సోరి, ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ అనాథాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఛారిటీ డే సందర్భంగా విద్యార్థులు, యాజమాన్యం తరపున రెండు క్వింటాళ్ళ బియ్యం, 20కిలోల కందిపప్పు ఆశ్రమంలోని అనాథలైన మానసిక వికలాంగుకు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేష్, ఇంఛార్జిలు దుర్గ, సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అతి పెద్ద గ్రంథంతో గిన్నీస్ రికార్డు... జహేదాకు అధికారుల అభినందనలు




జహెదాబేగాన్ని అభినందిస్తున్న అధికారులు

**హయత్‌నగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డా.జహెదాబేగం గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా కళాశాలకు మంచిపేరును తీసుకువచ్చిందని కళాశాల విద్య రీజనల్ జాయింట్ డైరెక్టర్ డా.యాదగిరి, డా.రాజేంద్రసింగ్ అన్నారు. తమిళనాడులోని ఈఎస్ఎన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో 10 మంది రచయితలతో కలిసి 200 ఆర్టికల్స్, 10,00,100 పేజీలతో అతిపెద్ద గ్రంథం షీఫర్ హర్‌సెల్ఫ్ ను రూపొందించగా... దీనికి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు లభించింది. గ్రంథ రచయితగా, సంపాదకురాలిగా జహెదాబేగంకు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నుంచి ప్రత్యేకంగా ప్రశంసాపత్రం, అఫీషియల్ సర్టిఫికెట్ దక్కింది. ఈ సందర్భంగా కళాశాల అధికారులు ఆమెను శనివారం కార్యాలయానికి పిలిపించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు, రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జోత్స్నప్రభ, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు ఇంతియాజుద్దీన్ ఫారూఖీ పాల్గొన్నారు.

## బిఎల్ఆర్‌కు లారీ అడ్డా యజమానుల సంఘీభావం

**ఉప్పల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** ఉప్పల్ పారిశ్రామికవాడలోని లారీ అడ్డా యజమానులు, కార్మికులకు తమ మద్దతు ఉంటుందని బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ పారిశ్రామిక వాడలోని లారీ అడ్డా యజమానులతో ఆయన బేటి అయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లారీఅడ్డాద్వారా ఉపాధి పొందుతున్న కార్మికులకు తన మద్దతు ఉంటుందని తెలిపారు. ఇసుక, ఇటుక, కంకర లారీల కార్మికులకు ప్రత్యేకంగా వాహనాలు పార్కింగ్ సదుపాయం కల్పించేందుకు అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. కార్మికులను వేధిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు శ్రీకాంత్‌గౌడ్, ముజఫర్, మహేందర్, బాలరాజు, బాలకృష్ణ, పాపిరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి : సత్తి కుమార్

**కుషాయిగూడ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** స్థానిక నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లను ఇవ్వకపోతే ఆందోళన చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పత్తి కుమార్ డిమాండ్ చేశారు. కాప్రా డివిజన్ సాయిబాబా నగర్‌లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా స్థానికులకు కాకుండా స్థానికేతర్లకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చారంటూ పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు ఆందోళన చేపట్టారు. ధర్నాకు దిగిన వారిని పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, జగదీష్, సుమన్, సందీప్‌గౌడ్, నరసింహ, రాము, విజయ్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల గుండెల్లో చిరస్మరణీయుడు దివంగత మహానేత వైఎస్ఆర్ : జక్కిడి

**మన్సూరాబాద్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** పేద ప్రజల గుండెల్లో చిరస్మణీయుడిగా ఉండే దివంగత మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ వర్ధంతినీ పురస్కరించుకొని కామినేని చౌరస్తాలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, ఎల్‌విరెడ్డి, నర్సింహారెడ్డి, పృథ్వీరాజ్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబంలో వివాహానికి కెఎంఆర్ సాయం

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలం జిల్లెలగూడ దాసరి నారాయణరావు కాలనీకి చెందిన ఓ పేద కుటుంబంలో వివాహానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కెఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ కొత్త మనోహర్‌రెడ్డి సాయం అందించారు. కాలనీకి చెందిన బెల్లి మల్లయ్యయాదవ్ కుమార్తె వివాహానికి పుస్తె, మెట్టెలు, ఇతర పెళ్ళి సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింహ యాదవ్, యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులకు డబుల్ బెడ్‌రూమ్‌లు : ఎన్వీఎస్ఎస్

**ఉప్పల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** ఉప్పల్‌నియోజకవర్గంలో స్థానిక ప్రజలను మోసగించి అనర్హులకు డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించారని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసి డబుల్ బెడ్‌రూమ్ సమస్యలను విన్నవించారు. అనంతరం ఎన్వీఎస్ఎస్ మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూములు గుర్తించి సర్వే చేయించి డబుల్ బెడ్‌రూమ్‌ల నిర్మాణానికి స్థలం కేటాయించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి అవాస్ యోజన అనుసంధానం చేసి 1588 ఇండ్ల నిర్మాణం ప్రారంభించి పూర్తి కేటాయింపులు సిద్దం చేసి పేదలకు ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం కేవలం 500 ఇళ్లు మాత్రమే లంచాలు ఇచ్చిన వారికి అక్రమంగా లాటరీ పేరిట కేటాయించడం సబబు కాదన్నారు. అర్హుల జాబితాను రెవెన్యూ, మున్సిపల్ కార్యాలయల్లో పెట్టకుండా అధికారులు 4 గదుల మధ్య కేటాయించారని తప్పు పట్టారు. త్వరలో బిజెపి ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## బాలాపూర్ కొంతమోని కుంటను కాపాడాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** బాలాపూర్‌లోని కొంతమోని కుంటను కాపాడాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్‌నాయకుల సహకారంతో కొంతమంది కొంతమోని కుంటను మట్టితో పూడుస్తూ బఫర్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బొర్ర రవి మాదిగ ఆరోపించారు. ఇప్పటికే కార్పొరేషన్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. ఈ నేపథ్యంలో కుంట ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో మట్టిని వేసి పూడ్చుతూ అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారికి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బాలాపూర్ ఎమ్మార్వోను డిమాండ్ చేశారు. కుంటను మట్టితో పూడ్చుతున్నా బిఆర్ఎస్ నాయకులు సైతం పట్టించుకోవడం లేదని, కుంట ఆక్రమణలపై పూర్తి ఆధారాలతో మంత్రి సబితారెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు.

## పవిత్ర అమృత వాటికను నిర్మించడానికి వినాయక్‌నగర్ డివిజన్‌లో మట్టి సేకరణ..

**నేరెడ్‌మెట్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ముగిం పు కార్యక్రమంలో భాగంగా దేశ రాజధాని డిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించడానికి ప్రధాని పిలుపు మేరకు తలపెట్టిన మట్టి సేకరణ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్‌రెడ్డి సూచనతో వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయస్వామి ఆలయంవద్ద నిర్వహించినట్లు డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, శక్తికేంద్రం ఇన్‌చార్జి సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామ్‌చందర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ది చెందాలంటే కేవలం ప్రధాని మోదీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వికె మహేష్, సదానంద్, మేరా మట్టి మేరా దేశ్ మల్కాజిగిరి ఇన్‌చార్జి రమేష్ గౌడ్, బీజెపి మేడ్చెల్ జిల్లా కార్యదర్శి, ఎస్టి మహిళ మోర్చ రాష్ట్ర కన్వీనర్ ఉమా మహేశ్వరి, లలిత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 8 లక్షలతో యుజిడి పనులు : మైనంపల్లి



యుజిడి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి, ప్రేమ్‌కుమార్

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని రాజా శ్రీనివాస్‌నగర్, న్యూ మధుసూదన్‌నగర్ కాలనీలలో రూ. 8 లక్షలతో యుజిడి పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కార్పొరేటర్ మేకల సునీతరామూయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, జలమండలి జిఎం సునీల్ కుమార్, మేనేజర్ నవీన్ కుమార్, నాయకులు మేకల రామూయాదవ్, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు. అదే విధంగా ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే హన్మంతరావు, కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌లు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు నాయకులు బాబు, సత్యనారాయణ, పిట్ల శ్రీనివాస్, రంగా విజయకుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు

## సిఎం సహాయనిధి పేదలకు వరం : బేతి



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుడిని రూ.రెండున్నర లక్షల చెక్కు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలకు తమ వంతు సహాయం చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు వెంకటేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గరిక సుధాకర్, వేముల సంతోష్‌రెడ్డి, శ్రీధర్, పరమేష్, బాలారాజు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీగల సత్యనారాయణరెడ్డికి మంత్రి నివాళి



తీగల సత్యనారాయణరెడ్డికి నివాళులర్పిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** నాటి ఉమ్మడి జిల్లెలగూడ మాజీ సర్పంచ్ తీగల సత్యనారాయణరెడ్డి దశదిన కర్మ సందర్భంగా శనివారం జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి విచ్చేసి ఆయనకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడైన మీర్‌పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ సేవలు ఎనలేనివి : బొల్లు కిషన్



వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**మలక్‌పేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ పేర్కొన్నారు. వైయస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బొల్లు కిషన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో నాయకులు చెగిరెడ్డి మదన్, రామకృష్ణ, రాజేష్, చందు తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ సేవలు చిరస్మరణీయం : భాష



వైయస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భాషాగౌడ్ తదితరులు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** తెలుగు ప్రజలకు మాజీ సిఎం వైయస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని యువజన కాంగ్రెస్ నాయకుడు లింగాల భాషా గౌడ్ పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా కొత్తపేటలోని వైయస్సార్ విగ్రహానికి లింగాల భాషాగౌడ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుతిక్ గౌడ్, ఆదిత్య, నవీన్, వహీద్, గణపతి, పునేష్, కిట్టు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

## పేదవాడి గుండెచప్పుడు వైఎస్సార్ : రాంరెడ్డి



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు

**సైదాబాద్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** దివంగత నేత వై.యస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కర్మన్‌ఘాట్‌లో ఆయన విగ్రహానికి ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మహానేత సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్, గడ్డిఅన్నారం, కొత్తపేట్, నాగోల్ డివిజన్ల అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, బద్దుల వేణుగోపాల్‌యాదవ్, లింగాల కిషోర్‌గౌడ్, మంజులారెడ్డి, నాయకులు రమేష్‌నాయక్, పన్యాల జైపాల్‌రెడ్డి, షరీఫ్, ప్రకాష్‌గుప్తా, కరీం, కృష్ణారెడ్డి, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో ఘనంగా దివంగత సిఎం వైఎస్ఆర్ వర్ధంతి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్,బడంగ్‌పేట్, అల్మాస్‌గూడలలో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డిలు మహానేత వైఎస్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి, ఎర్ర జైహింద్, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డితో పాటు అమృతానాయుడు, సుభాన్ యాదవ్, గొరిగె శ్రీశైలం, పుట్టగళ్ళ జగన్, పన్నాల రాజేందర్‌రెడ్డి, బంగారి అశోక్, ఇక్కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**పున్న గణేష్‌నేత ఆధ్వర్యంలో...**

**ఎల్.బి.నగర్, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్‌నేత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా దేప మాట్లాడుతూ పేదల కోసం 108, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో వెలుగులు నింపి సంక్షేమ రథసారథిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, గట్ల రవీంద్ర, నల్లెంకి ధనరాజ్‌గౌడ్, పిట్ట హరినాద్‌రెడ్డి, మూసుకు అంజిరెడ్డి, గోధ కృష్ణారెడ్డి, తలాటి రమేష్‌నేత, బొడ్డుపల్లి మహేందర్, జ్ఞానేశ్వర్‌యాదవ్, రాజునాయక్, పగడాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య గర్జనకు అనుమతి ఇవ్వాలని రాచకొండ సిపికి వైశ్య నాయకుల వినతి

**మన్సూరాబాద్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** వైశ్య హక్కుల సాధనకై అక్టోబర్ 1 వ తేదీన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే వైశ్య గర్జన సభకు అనుమతి ఇవ్వాలని ఎల్‌బినగర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్‌ను వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణగుప్త, వైశ్య ప్రతినిధులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాచం మాట్లాడుతూ వైశ్య కులస్థులలో ఎంతో మంది నిరుపేదలున్నారని, అదే విధంగా రాజకీయ పార్టీలలో సరైన ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ అక్టోబర్ 1వ తేదీన నిర్వహించే వైశ్య గర్జనకు వైశ్యులు వేలాదిగా తరలి రావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైశ్య నాయకులు ప్రేమ్‌గాంధీ, గుంత మురళిమోహన్, కూర రమేష్, తెలుకుంట్ల రాంబాబు, వీరు దివ్వెల తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌బినగర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కరీం నియామకం

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా కరీమ్ నియామకమయ్యారు. ఈ మేరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్రెడ్డి రామిరెడ్డి శనివారం పార్టీ కార్యాలయంలో కరీంకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్‌గౌడ్, శ్రీపాల్ రెడ్డి, కె.శివకుమార్, జిలానిషేక్, ఎం.డి.షరీఫ్, భార్గవ్ పాల్గొన్నారు.

## పెద్దఅంబర్‌పేటలో ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు

**హయత్‌నగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట గ్రామంలో ఈనెల 2 నుంచి 5వ తేదీవరకు కొనసాగనున్న నాభిశిల(బొడ్రాయి అమ్మవారు)పోతలింగన్న స్వామివారి విగ్రహ పునప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శనివారం గణపతిపూజ, హోమం నిర్వహించారు. వేదపండితుల మంత్రోశ్చరణలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కౌన్సిలర్లు సిద్ధంకి కృష్ణారెడ్డి, వడ్డేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి, దండెం నర్సింహారెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి దంపతులు హోమంలో పాల్గొన్నారు.

## పార్కుస్థలాన్ని రక్షించి కాలనీ సంక్షేమ సంఘానికి అప్పగించాలి: నర్సింహారెడ్డి

**హయత్‌నగర్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఫోర్జరీ సంతకాలతో పార్కుస్థలాన్ని కబ్జాచేసి నిర్మించిన ప్రైవేటు పాఠశాల భవనంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి శనివారం జీహెచ్ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, డీసీపీకి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన్సూరాబాద్ డివిజన్ రాజరాజేశ్వరి కాలనీలో బొమ్మలగుడి సమీపంలో 600 గజాల పార్కు స్థలానికి ఫోర్జరీ సంతకాలతో డాక్యుమెంట్లు సృష్టించి కబ్జాచేసి స్కూలు భవనాన్ని నిర్మించారని ఆరోపించారు. దీనిపై హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయ్యిందని, విషయాన్ని జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం దృష్టికి తీసుకువచ్చినా ఫలితం లేదన్నారు. అధికారుల అండదండలతోనే ఈ తతంగం జరిగిందని దీనిపై పూర్తివిచారణ జరిపి పార్కుస్థలాన్ని రక్షించి కాలనీ సంక్షేమ సంఘం వారికి అప్పగించాలని కోరారు.

## షార్ట్ సర్క్యూట్ ప్లాట్లు అగ్నిప్రమాదం మంటలను ఆర్పివేసిన అగ్నిమాపక సిబ్బంది

**మలక్‌పేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** అపార్ట్‌మెంట్‌లోని ప్లాట్‌లో షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంబంధించిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఓల్డ్ మలక్‌పేటలో రేస్‌కోర్స్ ప్రధాన రహదారిలోని సాధన అపార్ట్‌మెంట్‌లోని రెండవ అంతస్తులో అబ్దుల్ రెహమాన్ అనే వ్యాపారి అద్దెకి ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి షాట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించడంతో వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమందించారు. విషయం తెలుసుకున్న వారు హుటాహుటీన సంఘటన ప్రాంతానికి విచ్చేసిన రెండు అగ్నిమాపక శకటాలతో మంటలను ఆర్పివేసారు. కాగా సంఘటన ప్రాంతానికి విచ్చేసిన చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌రెడ్డి పరిస్థితిని సమీక్షించారు.

## సాయి ఆలయంలో శ్రావణ మాస వేడుకలు



ఆలయంలో పూజలు చేస్తున్న ట్రస్టు సభ్యులు ఎం.వి.సుభాష్ తదితరులు

**నేరెడ్‌మెట్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** ఆనంద్‌బాగ్ లోగల సాయిబాబా ట్రస్ట్ యూబీ సమీపంలోని సాయిబాబా ఆలయంలో ఘనంగా శ్రావణ మాసం 3వ శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. అమ్మవారికి భక్తులు విశేష అభిషేకం, సోడశోపచారము, కుంకుమార్చన వాయనాలు నిర్వహించారు. సాయిబాబా ట్రస్ట్ ఆనంద్‌బాగ్ కమిటీ యం.వి.సుభాష్, ఆర్.ఎస్.మూర్తి, సమ్మారావు, మనోహర్, నాగమురళి, మల్లికార్జున్‌తో పాటు ఆలయ పూజారి సత్య పండిత్ పాల్గొన్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు

**మలక్‌పేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చావుని డివిజన్ గుడిబౌలి కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన సాలార్ ఉచిత కుటుంబ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే బలాల డివిజన్ కార్పొరేటర్ సాలం షాహిద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత శిక్షణ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా ఇంఛార్జి నజియా, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.